తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
మంగళవారం
18.02.2025 | పేజీలు : 08
Follow :

# పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి




### ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి: మంత్రి శ్రీధర్ బాబు

### కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం : ఎమ్మెల్యే విజయ రమణారావు

**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** పెద్దపల్లి పట్టణం కేంద్రంలోని స్వరూప గార్డెన్స్ లో సోమవారం ఉమ్మడి మెదక్, నిజామాబాద్ ,ఆదిలాబాద్, కరీంనగర్, పట్టభద్రుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థి డాక్టర్ వూట్కూరి నరేందర్ రెడ్డి నీ బలపరిచిన పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.పెద్దపల్లి నియోజకవర్గ పట్టభద్రులు ఆత్మీయ సమ్మేళనానికి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణ రావు అధ్యక్షతనలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు.అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ ఎమ్మెల్సీ భాను ప్రసాద్ రావు ,ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి బండారి శ్రీకాంత్ పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఆల్ ఫోర్స్ అనే పేరు చూడకుండా కాంగ్రెస్ పార్టీ వైపు ఉండి ఆలోచించి ఒకసారి అవకాశం ఇవ్వాలని, ఒక వ్యవసాయ కుటుంబంలో జన్మించిన నేను ట్యూషన్ చెప్తూ ఈరోజు ఈ స్థాయికి వెళ్ళాను అంటే ఒకసారి ఆలోచించాలని, సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారం నమ్మకూడదని, మా సంస్థలో చదువుకోవాలనే విద్యార్థులకు 10% రాయితీ కల్పిస్తానని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని నాకు అవకాశం కల్పించడానికి ప్రతి ఒక కార్యకర్త సహకరించాలని విజ్ఞప్తి చేశారు, నాపై నాకు నమ్మకం ఉందని, నావద్ద విద్యను అభ్యసించిన నా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, మా ఉపాధ్యాయులు ఓటు వేస్తారని, అలాగే మీ వంతు కూడా నాకు గెలుపుకు కృషి చేయాలని కోరారు .అనంతరం మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్, రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధిష్టాన మేరకు ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి నీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నిలబెట్టింది.

మిగతా 2లో..



## తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటున్నారు

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

### ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు

మంథని, (జనంసాక్షి) : పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి బారత దేశ చిత్రపటంలో అగ్రస్థానంలో నిలిపిన గొప్ప నాయకులు కేసీఆర్ అని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినం సందర్భంగా మంథని పట్టణంలోని ముక్తి ఆశ్రమ ఆవరణలో మొక్కలునాటిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆనాడు కేసీఆర్ ఉద్యమంతోనే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందని, అలాంటి స్వరాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుకు నడిపించారని అన్నారు. ఈనాడు తెలంగాణ ప్రజలు సంతోషంగా

మిగతా 2లో..



## ప్రకృతి రమణీయం.. గోగిపూల సోయగం

ఈ అద్భుత సృష్టిలో మనసుపెట్టి వీక్షించాలి గాని ప్రకృతిలో మానవ మనుగడకు చేరువలో ఎన్నో అందాలు వీక్షించవచ్చు. వేసవి కాలం సమీపిస్తుండడంతో ప్రకృతిలో చెట్లు పాత ఆకులను నేలకు రాలుస్తూ, కొత్త చిరుకొమ్మలకు ప్రాణం పోస్తూ ఉంటాయి. ప్రస్తుతం చెట్ల ఆకులు ఎండిపోయి కనిపిస్తుండగా గోగిపూల(మోదుగ) చెట్లు మాత్రం లేత చందనం వర్ణంలో తలుక్కున మెరుస్తున్నాయి. నిజంసాగర్ మండలంలో మల్లూరు గ్రామంలో దారి వెంట అక్కడక్కడ గోగి పూల చెట్లు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. - నిజంసాగర్ (జనంసాక్షి)

## పకడ్బందీగా ప్రజావాణి

### దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలి:కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనంసాక్షి):ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను సంబంధిత శాఖల అధికారులు పరిశీలించి సత్వర చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు ప్రజావాణి లో 58 అర్జీలు రావడం జరిగిందని తెలిపారు. భూ సమస్యలు, రైతు భరోసా, వ్యక్తిగత సమస్యలు వంటి దరఖాస్తులు రావడం జరిగాయని. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ వి.విక్టర్, జడ్పీ సీఈవో చందర్ నాయక్,

మిగతా 2లో..

## 'కాళేశ్వరం'పై బీఆర్ఎస్ అబద్ధపు ప్రచారం

### వాటిని ప్రజలు నమ్మొద్దు : కేకే మహేందర్ రెడ్డి

**ముస్తాబాద్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**

అబద్ధపు పునాదుల మీద ఏర్పడ్డ బీఆర్ఎస్ పార్టీ అవే అబద్దాలతో పబ్బం గడుపుతూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కేకే మహేందర్ రెడ్డి అన్నారు. ముస్తాబాద్ మండలం నామాపూర్ లో కేకే మహేందర్ రెడ్డి గృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎస్సారెస్పీ వరద కాలువ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ఎల్లంపల్లి మిడ్ మానేరు ప్రాజెక్టు ద్వారా మల్లన్న నీటిని అందించి అక్కడి నుంచి సిరిసిల్ల నియోజకవర్గానికి సాగునీరు అందించడం జరుగుతోందని, నిరూపయోగంగా మారిన కాళేశ్వరం చుక్క నీరులేని పరిస్థితిఉందని దానితో మిడ్‌మానేరులోకి నీరు ఎలా వస్తుందని ఆయన ప్రశ్నించారు. కేటీఆర్, ఆ పార్టీ నాయకులు

మిగతా 2లో..



## ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదు చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా కట్టుదిట్టంగా నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలో బాలికల హాజరు శాతం, మధ్యాహ్నం భోజన పథకం అమలు, విద్యార్థినులకు అందుతున్న విద్య బోధన తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు, పనిచేసే ఉపాధ్యాయుల హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలని, హాజరు వివరాలు ఆన్లైన్లో నమోదు

మిగతా 2లో..



## విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయం ఆకస్మిక తనిఖీ చేసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా...

తంగళ్ళపల్లి ఫిబ్రవరి 17(జనం సాక్షి):నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ ప్రతి రోజూ కామన్ డైట్ మెనూ ప్రకారం భోజనాలు పెట్టాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్లపల్లిలోని సిరిసిల్ల మైనార్టీ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యాలయాన్ని సోమవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిలోనీ బియ్యం, కూరగాయలు, పండ్లు, కోడి గుడ్లు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించారు. ఆర్ఓ ప్లాంట్ పరిశీలించి, స్వయంగా కలెక్టర్ ఆ నీటిని తాగి నాణ్యతను తనిఖీ చేశారు. నాణ్యత ప్రమాణాలు మేరకే ఆహార పదార్థాలు, పండ్లు, కూరగాయలు, కోడి గుడ్లు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో..





## యువజన కాంగ్రెస్ నాయకులకు శిక్షణ శిబిరం

**పిట్లం,ఫిబ్రవరి17(జనంసాక్షి)** అఖిలభారత యువజన కాంగ్రెస్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ శివారులోని మహేశ్వరం కార్పోల్ చంద్రా రెడ్డి రిసార్ట్ లో నిర్వహిస్తున్న తెలంగాణ యువజన కాంగ్రెస్ "యువ క్రాంతి.. బనియానిది"శిక్షణా కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు మధుసుధన్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డితో కలిసి,యువజన కాంగ్రెస్ బలోపేతంపై తీసుకోవల్సిన చర్యలపై చర్చించినట్లు జుక్కల్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్రోజ్,బాన్సువాడ నియోజకవర్గ మన్సూర్ పాల్గొన్నారు.

## తాండూర్ వాసికి జాతీయ స్థాయి పురస్కారం



**నాగిరెడ్డిపేట(జనంసాక్షి):** హైదరాబాదులోని సార్వత్రిక పరిస్థితులు విశ్వ ఆర్ట్స్ ఆధ్వర్యంలో డాక్టర్ రంజిత్ నేతృత్వం లో వివిధ రంగాల్లో ప్రావిణ్యత కలిగిన వ్యక్తి సేవలను గుర్తించి ప్రతిష్టాత్మకమైనటువంటి జాతీయస్థాయి పురస్కారాలను సోమవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ న్యాయమూర్తి మధుసూదన్ రావు పాల్గొన్నారు.సంస్థ అధినేత డాక్టర్ రంజిత్ డాక్టర్ వీరభోగ వసంత రాయల చేతుల మీదుగా నాగిరెడ్డిపేట్ మండల తాండూర్ గ్రామానికి చెందిన కొమ్మ దత్తు ప్రాచీన కళాను పోషించడంలో వారి సేవలను గుర్తించి జాతీయ విశిష్ట సేవ పురస్కారాన్ని అందజేశారు.తాండూరు గ్రామానికి చెందిన కొమ్మ దత్తు జాతీయ విశిష్ట సేవ పురస్కారాన్ని అందుకున్నందుకు మండలంలోని పలువురు ప్రజాప్రతినిధులు,నాయకులు, అధికారులు ఇలాగే మరిన్ని పురస్కారాలు అందుకోవాలని అభినందనలు తెలియజేశారు.

## 'కాళేశ్వరం'పై కేటీఆర్ అబద్ధపు ప్రచారం

రైతులను తప్పుదోవ పట్టిస్తూ గోదావరి జిల్లాలు కాలేశ్వరం ద్వారా అందుతున్నాయని అబద్ధపు ప్రచారం చేస్తున్నారని అన్నారు. తొమ్మిదవ ప్యాకేజీని పండబెట్టిన కేటీఆర్ ఇప్పుడు మల్లన్న సాగర్ తో ఎగువ మానేరులోకి ముస్తాబాద్ కు గోదావరి జలాలు వస్తున్నాయని ప్రచారం చేస్తున్నారని అన్నారు. తొమ్మిది, పదోవ ప్యాకేజీలను పూర్తి చేయని అసమర్ధ కేటీఆర్ తన తప్పును తప్పిపుచ్చుకునేందుకే కాలేశ్వరం ద్వారా గోదావరి జలాలు వస్తున్నాయని గ్లోబల్ ప్రచారానికి తెరలేపారని అన్నారు.కనుకవ్వకు 11 గుంటల స్థలం ఉండగా ఆ మేరకే 1650 రూపాయలు బ్యాంకులో జమ చేసామని ఆమెకు 31 స్థలం ఉన్నట్లు హరీష్ రావు పేర్కొనడం హాస్యాస్పదమన్నారు. నిజా నిజాలు తెలుసుకోకుండా పత్రికలు, టీవీలలో కనబడడం కోసం అసత్య ప్రచారాలు చేయడాన్ని ప్రజలు గమనిస్తున్నారని వెల్లడించారు. కేంద్రమంత్రి నిర్మల సీతారామన్ పార్లమెంట్లో చేసిన ప్రకటనను కేటీఆర్ అబద్ధమని చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా టిఆర్ఎస్ పార్టీ నేతలు నాయకులు అసత్య ప్రచారాలను మానుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏళ్ల బాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి కొండం రాజిరెడ్డి, మాజీ జడ్పీటీసీ గుండం నర్సయ్య, పోతుగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెలుముల రామిరెడ్డి, మాజీ ఏఎంసీ చైర్మన్ అంజన్ రావు, అనిల్, తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్‌దే విజయం

### మంత్రి శ్రీధర్‌బాబు..ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్..



**గోదావరిఖని, జనంసాక్షి:** పట్టభద్రులు ఓటు హక్కును వినియోగించుకోవాలని,పట్టభద్రుల ఎమెమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమని మంత్రి శ్రీధర్‌బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. స్థానిక ఆర్ఆర్ గార్డెన్స్‌లో రామగుండం నియోజకవర్గానికి సంబంధించిన పట్టభద్రులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు.పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీధర్‌బాబు హాజరయ్యారు.అలాగే ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ మాట్లాడుతూ ఈనెల 27న జరగనున్న కరీంనగర్-మెదక్-ఆదిలాబాద్-నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వూట్కూరి నరేందర్ రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలుచేకూరుస్తుందని ఎమ్మెల్యే విజయ రమణరావు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్-2లో గల వూట్కూరి నరేందర్‌రెడ్డికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్స్,వ్యవసాయ మార్కెట్ చైర్మన్లు, డైరక్టర్లు, సింగల్ విండో చైర్మన్లు, డైరక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు,ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు,పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పదిలో 100% శాతం సాధించాలి


### జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనంసాక్షి) పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ కణబరచాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కామారెడ్డి జిల్లా రాజంపేట్ మండలంలోని జిల్లా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. సోమవారం పదవ తరగతి గదిలోకి వెళ్ళి విద్యార్థులు చదువుతున్న తీరును ఆరా తీసారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ,వచ్చే వార్షిక పరీక్షలో వంద శాతం ఉత్తర్ణత సాధించాలని, శ్రద్ధ పెట్టి చదవాలని అన్నారు. టీచర్ చెప్పిన పాఠాన్ని శ్రద్ధగా విని అర్థం చేసుకోవాలని, అర్థంకాని విషయాలను అడిగి తెలుసుకోవాలని అన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి లోనుకాకుండా శ్రద్ధతో చదవాలని తెలిపారు. చదువులో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి చదివించాలని చెప్పారు. ఏ సబ్జెక్టులో వెనుకబడి ఉన్నారో తెలుసుకొని సంబంధిత టీచర్ పర్యవేక్షణలో ప్రత్యేకంగా తరగతులు నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం 92 శాతం మంది ఉత్తీర్ణత సాధించారని, ఈ సంవత్సరం వంద శాతం సాధించేలా విద్యార్థులను తయారు చేయాలనీ సూచించారు. మాథ్స్ టీచరుగా కలెక్టర్ బోర్డుపై స్వయంగా లెక్క రాస్తూ విద్యార్థులచే లెక్కలకు సమాధానాలు రాబట్టారు. విద్యార్థులు మరింత దీక్షతో చదివితే మంచి స్థానంలో రాణిస్తారని తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ వారి పురోగతికి టీచర్లు కృషి చేస్తున్నారని హెడ్ మాస్టర్ ఈశ్వరయ్య తెలిపారు. విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులను కలెక్టర్ అందించారు. జిల్లా విద్యా శాఖాధికారి రాజు, మండల విద్యా శాఖాధికారి పూర్ణచందర్, తహసీల్దార్ అనీల్, ఇన్చార్జి ఎంపీడీఓ రఘువీర్, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ఆంధ్ర విద్యాసంస్థల కంటే రాష్ట్రం లో అల్ఫోర్స్ విద్యాసంస్థలు దీటుగా ఫలితాలు ఇస్తున్న క్రమంలో విద్యావేత్త, చిన్న స్థాయి నుండి ఎదిగిన అతను కాంగ్రెస్ పార్టీలోకి వస్తే పార్టీకి చేదోడువాదులుగా ఉంటాడని, ఆల్ ఫోర్స్లో చదువుకోవాలనే పేద విద్యార్థులకు 10 పది శాతం రాయితీ కల్పిస్తారని, రాష్ట్ర ప్రభుత్వం రాబోయే కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ విద్యాసంస్థల కొరకు అనుభవమైన వ్యక్తి తో సలహా సూచనల కొరకు తను ఉపయోగపడతాడని అన్నారు. ప్రతి నాయకుడు కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు కృషి చేయాలని అత్యధిక మెజార్టీతో బలపరిచిన అభ్యర్థి నెంబర్ 2 పై ఓటు వేసే విధంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు.పత్తిపాక రిజర్వాయర్ పనులను త్వరలోనే ప్రారంభించే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి కి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు.నియోజకవర్గ పట్టభద్రులు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, సందన వేణి సునీత రాజేందర్ యాదవ్, మైనార్టీ నాయకులు సయ్యద్ మస్రత్, అక్బరుద్దీన్, చేతి ధర్మయ్య,,డైరక్టర్లు, సింగల్ విండో డైరక్టర్లు, తాజా మాజీ కౌన్సిలర్లు, నుగిల్ల మల్లయ్య యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్.ఎస్.యు.ఐ నాయకులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆలయంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ప్రత్యేకపూజలు

**గాంధారి, ఫిబ్రవరి 16 (జనంసాక్షి):** ఎల్లారెడ్డి నియోజకవర్గ శాసనసభ్యులు మదన్మోహన్, సదాశివనగర్ మండలం భూంపల్లి గ్రామంలో శ్రీ అంబరీశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్, మాట్లాడుతూ.. భూంపల్లి స్టేజి వద్ద నుండి అంబరీశ్వర ఆలయం వరకు బీటీ రోడ్డు నిర్మిస్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజలు మళ్లీ కేసీఆర్ పాలనను కోరుకుంటాండ్లు!

ఉండటానికి కేసీఆర్ సాధించిన తెలంగాణ రాష్ట్రమే అనే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. కేసీఆర్‌కు నియోజకవర్గ ప్రజల పక్షాన జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

**ఉప్పట్లలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు**

మంథని మండలం ఉప్పట్ల గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను గ్రామ బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ముఖ్య అతిథిగా హజరై కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం గ్రామ బీఆర్ఎస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో మినీ వాటర్ ఫ్రిజ్‌ను గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ చేతుల మీదుగా అందజేశారు.

## విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

అనంతరం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మాట్లాడారు. కామన్ మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రూసా ఫాతిమా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి హాజరు ఎఫ్.ఆర్.ఎస్ ద్వారా నమోదు చేయాలి

చేయాలని కలెక్టర్ తెలిపారు.భవిష్యత్తులో మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించి బిల్లులు త్వరగా జనరేట్ చేసి చెల్లింపులు జరిపేందుకు కూడా ఎఫ్.ఆర్.ఎస్ హాజరు పరిగణలోకి తీసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, ఎంఈఓ సురేందర్, ప్రధానోపాధ్యాయురాలు అరుణ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా ప్రజావాణి

జిల్లా అధికారులు పాల్గొన్నారు. జిల్లా, మండల అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని, తమ శాఖకు సంబంధించిన పనులను పర్యవేక్షించాలని, క్షేత్ర స్థాయిలోని అధికారులతో సమీక్షలు నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. తహసీల్దార్లు ఎల్.ఆర్.ఎస్., ధరణీ వంటి వాటిని పరిశీలించి చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల పరిషత్ అధికారులు ప్రాపర్టీ టాక్స్, పారిశుధ్యం, సెగ్రిగేషన్ షెడ్స్, నర్సరీ, మొక్కల పెంపకం వంటి వాటిపై సమీక్షలు నిర్వహించి, చర్యలు తీసుకోవాలని తెలిపారు.సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో ఇటీవల పాల్గొనని కుటుంబాల వివరాలు నేటి నుండి 28 వరకు ఇటీవల సర్వే లో నమోదు చేసుకొనని కుటుంబాల వివరాలు ఎంట్రీ చేసుకునే విధంగా ప్రభుత్వం మరొక అవకాశం కల్పించిందని తెలిపారు. సర్వే కు సంబంధించిన కుటుంబ వివరాలు నమోదు చేసుకునేందుకు మండల అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లోని ప్రజా పాలన సేవా కేంద్రాల్లో నిర్ణీత ప్రోఫార్మాలో పూర్తి వివరాలు నమోదు చేసుకోవచ్చున్నారు.



## ఎమ్మెల్యే ఆదేశాల మేరకు బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం

**రామడుగు(జనంసాక్షి):** రామడుగు మండలం కొక్కెరకుంట గ్రామానికి చెందిన అనమల్ల రవి అనారోగ్య కారణాలతో బాధపడుతుండగా వారి దీనిస్థితి తెలుసుకున్న చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశం మేరకు మాజీ ఎంపీపీ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జవ్వాజి హరీష్ వారి కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## టాలెంట్ టెస్ట్‌లో 'శ్రీ ప్రగతి' విద్యార్థుల ప్రతిభ




**రామడుగు(జనంసాక్షి):** శ్రీనివాస రామానుజన్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో డిసెంబర్‌లో నిర్వహించిన టాలెంట్ టెస్ట్‌లో ఉత్తమ ప్రతిభ కనపరిచి రాష్ట్ర 8వ ర్యాంకు సాధించిన 'శ్రీ ప్రగతి' విద్యార్థులు మనుశ్రీ, ప్రమోద్ కుమార్, తనుశ్రీ, హాసిని అవార్డులు పొందారు. ఈ సందర్భంగా వీరికి శనివారం హనుమకొండ కాకతీయ విశ్వవిద్యాలయం ఆడిటోరియంలో అవార్డులు ప్రదానం చేశారు. విద్యార్థులను పాఠశాల యాజమాన్యం అన్నదానం రాధాకృష్ణ, ప్రిన్సిపాల్ మునీందర్ రెడ్డి మ్యాథమెటిక్స్ ఉపాధ్యాయులు మంద తిరుపతి సహారాబాలు అభినందించారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చు

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) : విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని, పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున సామాజిక కార్యకర్త సిర్రం రమేష్ సోమవారం ఎల్లారెడ్డిపేట మండలంలోని బండలింగంపల్లి గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తన సొంత ఖర్చులతో స్టడీ చైర్స్ పంపిణి చేశారు. అదేవిధంగా బండలింగంపల్లి గ్రామానికి చెందిన జంగ నర్సారెడ్డి తన సొంత ఖర్చులతో జిల్లా పరిషత్ పాఠశాలకు మేన్ గేట్ కోసం 50వేల రూపాయలు అందించారు. సిర్రం రమేష్ 30 మంది విద్యార్థులకు 30వేల రూపాయల విలువగల స్టడీ చైర్స్‌ను అందించారు. రమేష్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత విద్యను అభ్యసించినప్పుడే సమాజంలో మంచి గౌరవం ఉంటుందన్నారు. గ్రామస్తులు పాఠశాల అభివృద్ధి కోసం, విద్యార్థుల అవసరాల కోసం తమవంతుగా ముందుంటామని హామి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. వెంకట్‌రెడ్డి, విద్యాకమిటి చైర్మన్ మహ్మద్ యూసుఫ్, మాజీ వైస్ ఎంపిపి దడిగెల పర్శరాంరెడ్డి, దడిగెల లక్ష్మారెడ్డి, జంగ నర్సిరెడ్డి, కొండ దేవరెడ్డి, కసారివేని ఎల్లం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# రోగులకు వైద్య సేవల్లో నిర్లక్ష్యం చేయొద్దు

**జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ పెంచలయ్య**

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయాధికారి డాక్టర్ పెంచలయ్య సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు తగిన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. వేసవి కాలం ప్రారంభం అవుతున్నందున వడ దెబ్బతో వచ్చు రోగులకు తగిన వైద్యం సకాలంలో అందించాలన్నారు. సాధారణ ప్రసవాల సంఖ్య పెంచేలా కృషి చేయాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి సమన్వయంతో ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన వైద్యం చేయాలని నిర్లక్ష్యం వహించవద్దన్నారు. అన్ని రకాల మందులు



అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా కలెక్టర్ కేటాయించిన నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించి త్వరిగతిన పూర్తి అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఎల్లారెడ్డిపేట సామాజిక ఆరోగ్య కేంద్రంలో ఆందిస్తున్న ఓపి, ఐపి సేవలను చూసి సిబ్బందిని అభినందించారు. ఆయన వెంట సూపరింటెండెంట్ డాక్టర్ ప్రదీప్, డాక్టర్ బాబు, డాక్టర్ ఓంకార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.




## స్వయం ఉపాధి శిక్షణతో ఉపాధి

**ది రాజేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజేష్**

ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) : ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సోమవారం దీ రాజేష్ ఫౌండేషన్, సేవా భారత్ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కార్యక్రమం ప్రారంభించారు. సర్ఫ్, ఫినైల్, సోఫెయిల్, వాసెలిన్, పెయిన్ బామ్ తయారు చేయడానికి నిరుద్యోగులకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ది రాజేష్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు రాజేష్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న నిరుపేద కుటంబాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. రోజు వారి జీవితంలో ఖర్చులు తగ్గించుకోవడానికి, చిన్న వ్యాపారం చేస్తూ ఆదాయం పెంచుకోవడానికి ఈ వస్తువుల తయారీ ఎంతగానో ఉపాయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో శిక్షణ ఇవ్వడానికి సేవా భారత్ సంస్థ ప్రతినిధి రాజు పాల్గొని మాట్లాడుతూ వ్యక్తిగత పెరుగుదల, అభివృద్ధికి చెందిన కొత్త నైపుణ్యాలను నేర్చుకుంటారన్నారు. వృత్తిపరమైన లక్ష్యాలను సాధించడానికి వ్యక్తులకు ఈ శిక్షణ సహాయపడుతుందన్నారు. ఈ శిక్షణలో పాల్గొనేవారు వారి సామర్థ్యాలపై మరింత సానుకూల స్వీయతను అభివృద్ధి చేసుకుంటారన్నారు.

## ఫిబ్రవరి 18 నుంచి 22 వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహణ

**ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన**



**పెద్దపల్లి(జనంసాక్షి) :** 18 నుంచి 22 వరకు జూనియర్ కళాశాల యందు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 3 నుంచి 17 వరకు జరుగుతున్నాయని తెలిపారు. ఒకటి, రెండు, మూడో విడతల ప్రాక్టికల్ పరీక్షలలో గైరా హాజరైన విద్యార్థిని విద్యార్థులకు ఫిబ్రవరి 18 నుంచి ఫిబ్రవరి 22 వరకు ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురు పెద్దపల్లి యందు తిరిగి నిర్వహించడం జరుగుతుందని, దీనికి సంబంధించిన టైం టేబుల్ వివరాలు సంబంధిత కళాశాల ప్రిన్సిపాల్ లను సంప్రదించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న అవకాశాన్ని గైర్హాజరైన విద్యార్థిని విద్యార్థులందరూ చదివియోగం చేసుకోవాలని ఇంటర్మీడియట్ జిల్లా నోడల్ అధికారి కల్పన ఆ ప్రకటనలో తెలిపారు.

## అన్నదానానికి బియ్యం వితరణ

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి మండలం మానాలలో వెలసిన శ్రీ శంభు లగేశ్వర స్వామి వారి జాతరకు భక్తుడు ఉమ్మడి మానాల గ్రామానికి చెందిన భక్తుడు గుగులోత్ ప్రకాష్ హైదరాబాదులో వజ్రా హాస్పిటల్ యజమాని మహాశివరాత్రి సందర్భంగా వచ్చే భక్తులకు అన్నదాన కార్యక్రమానికి 15 క్వింటాళ్ల బియ్యాన్ని వితరణ చేశారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు నాయకులు గ్రామస్తులు ఆయనను అభినందించారు. అలాగే ఆలయ కమిటీ వారు ఆయనను సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో రుద్రంగి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు తూమ్ జలపతి, మాజీ వైస్ ఎంపీపీ పిసరి భూమయ్య,కొండ రాజేందర్, జక్కు మోహన్, తదితరులు ఉన్నారు.

## బుగ్గ రాజన్న ఆలయంలో ఘనంగా కళ్యాణ పత్రిక కార్యక్రమం

**పాల్గొన్న ఎఎంసిచైర్మన్ తిరుపతి**

రుద్రంగి (జనంసాక్షి):రుద్రంగి మండల కేంద్రంలో స్వయంభూగా వెలిసిన శ్రీ బుగ్గ రాజేశ్వర స్వామి వారి కళ్యాణం సందర్భంగా వేద పండితుల మధ్య సోమవారం కళ్యాణ మహోత్సవ పత్రికను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పెట్టగా అట్టి కార్యక్రమానికి ఏఎంసి చైర్మన్ చెలకల తిరుపతి, ఆలయ కమిటీ చైర్మన్ పుట్టుకపు రాజిరెడ్డి, మాజీ జెడ్పిటిసి గట్ల మీనయ్య, డిసిసి కార్యదర్శి గడ్డం శ్రీనివాస్ రెడ్డి ,సీనియర్ నాయకులు తర్రె మనోహర్, ఏర్రం గంగ నరసయ్య, ఇప్ప మహేష్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఎంసి చైర్మన్ చెలకల తిరుపతి మాట్లాడుతూ శివరాత్రి పర్వదినం సందర్భంగా 26న కళ్యాణం 27న,జాతర, అనంతరం భక్తుల సౌకర్యార్థం అన్న వితరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారికి తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని అన్నారు.

## వార్షిక క్రీడోత్సవాలు

సిరిసిల్ల టౌన్ ఫిబ్రవరి 17 (జనం సాక్షి) సిరిసిల్ల జిల్లా శ్రీచైతన్య టెక్నో స్కూల్ లో పీ,పీ,టీ ఆన్వల్ స్పోర్ట్స్ మీట్ 2025 అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జడ్జి రాధికాజైస్వాల్ హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి క్రీడల్ని ప్రారంభిచారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసికోల్లాసానికి ఎంతగానో దోహాద పడుతాయని, విద్యార్థులతో బాటు వారి తల్లిదండ్రులు కూడా . ఈ క్రీడల్లో పాల్గొనడం చాలా ఆసక్తిని కలిగించిందని, ఇలాంటివి నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నూతనోత్సాహం కలిగి చదువుల్లో మరింతగా రాణిస్తారన్నారు. తాను ఇక్కడికి రావడం ఎంతో సంతోషం కలిగించిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆట పాటలు ఆహుతుల్ని అలరించాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆకునూరి వెంకటేష్. డీన్ గాజుల గణేష్. రవీందర్ ఇంచార్జి నీలిమ. మరియు ఉపాధ్యాయిని ఉపాద్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి..

**సింగరేణి అధికార ప్రతినిధి కిరణ్‌బాబు..**

**గోదావరిఖని, జనంసాక్షి:** సింగరేణి సేవా సమితి ఆర్‌జీ-1ఆధ్వర్యంలో మాత రిసెర్చ్ ఇనిస్టిట్యూట్ స్వచ్ఛంద సంస్థ హైదరాబాద్ ద్వారా ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరాన్ని ఆర్‌సీఓఏ క్లబ్‌లో ఈనెల 19న బుధవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 6గంటల వరకు నిర్వహించనున్నారు. ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరంలో ఆయుర్వేద స్పెషలిస్టు డాక్టర్ విశ్వనాధమహర్శి ప్రత్యేకించి ఇంగ్లీష్ మందులతో తక్కువకాని వివిధ వ్యాధులకు, ఆనారోగ్య సమస్యలకు,చర్మవ్యాధులకు, మోకాళ్ళ నొప్పులకు, గుండె దడ, బిపి, షుగర్, థైరాయిడ్, మలబద్ధకం, అజీర్ణం, పక్షవాతం, అస్తమా, స్త్రీలకు సంబంధించిన వ్యాధుల నివారణ కోసం ఈవైద్య శిబిరం నిర్వహించనున్నారు. వైద్య పరీక్షలు పూర్తిగా ఉచితంగా, మందులకు నామమాత్రం వెల తీసుకుంటామని డాక్టర్ తెలిపారు. పూర్తి వివరాలకు అయుర్వేద స్పెషలిస్టు డాక్టర్ విశ్వనాధమహర్శి, సెల్ నం. 98495 74706 సంప్రదించాలని సింగరేణి అధికార ప్రతినిధి, డీజీఎం (పర్సనల్) కిరణ్‌బాబు తెలిపారు. ఈ అవకాశాన్ని సింగరేణి ఉద్యోగస్తులు, వారి కుటుంబ సభ్యులు, సింగరేణి ప్రభావిత, పారిశ్రామిక ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

## జీవితంపై విరక్తితో వ్యక్తి బలవన్మరణం





ఎల్లారెడ్డిపేట, ఫిబ్రవరి 17, (జనంసాక్షి) ఎల్లారెడ్డిపేట మండలంలోని బొప్పాపూర్ గ్రామానికి చెందిను అనుమ కనుకయ్య (40) అనే వ్యక్తి సోమవారం జీవితంపై విరక్తి చెంది తన ఇంట్లోని సీలింగ్ ఫ్యాన్‌కు ఉరివేసుకొని మృతిచెందాడు. మృతునికి ఆర్థిక ఇబ్బందులు ఉండడంతో మానసికంగా కృంగిపో యేవాడని స్థానికులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మి (38), కూతురు శ్రీలత (22), కొడుకు నవీన్ (20)లు ఉన్నారు. సంఘటన స్థలానికి పోలీసులు వెళ్లి పరిశీలించి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం సిరిసిల్ల ఏరియా ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సబ్ పోస్టఆఫీస్ ఏర్పాటు చేయించాలి

**కేంద్ర మంత్రి బండి సంజయ్ కి వినతి**

పెద్దపల్లి,ఫిబ్రవరి 17(జనంసాక్షి) : జూలపల్లి మండలకేంద్రంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయించి జూలపల్లి మండల ప్రజలకు ఇబ్బందులు తొలగించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ కి మాజీ ఎంపీటీసీ, బీజేపీ సీనియర్ నాయకుడు అమరగాని ప్రదీప్ కుమార్‌లి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు సోమవారం రోజున బీజేపీ జిల్లా అధ్యక్షులు కర్రె సంజీవరెడ్డి తో కలిసి ప్రదీప్ కుమార్ వినతిపత్రం అందచేశారు. జూలపల్లి మండలం ఉమ్మడిగా ఉన్నప్పుడు సబ్ పోస్ట్ ఆఫీస్ ఉన్నప్పటికీ ఎలిగేడు మండలంగా ఏర్పడినప్పుడు సబ్ పోస్ట ఆఫీస్ ఎలిగేడు మండల కేంద్రంలోనే ఉండిపోగా జూలపల్లికి అన్యాయం జరిగిందని మాకు కూడా పోస్ట్ ఆఫీస్ కావాలని గత పదిహేనేళ్ళుగా పోరాడుతున్నామని గత ప్రభుత్వాలు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి మాట్లాడుతూ జూలపల్లిలో సబ్ పోస్టాఫీస్ ఏర్పాటు చేయాలనీ తాను గతంలోనే స్థానిక ఎంపీటీసీ మమతాప్రదీప్ విజ్ఞప్తి మేరకు కేంద్ర సమాచారం కమ్యూనికేషన్ల శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు గుర్తు చేశారని, ప్రస్తుతం మళ్ళీ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జూలపల్లిలో సబ్ పోస్టఆఫీస్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటానని అన్నారని తెలిపారు











# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ జన్మదినోత్స వాన్ని పురష్కరించుకుని సోమవారం మంథనిలోని కమాన్‌పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షులు తాటికొండ శంకర్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పంపిణి చేసి ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు. మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ శాఖలో ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మొదటి బైపాస్ రహదారిలో దాదాపు 100 మొక్కలను నాటి కెసిఆర్ కి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజన్నకు అత్యంత ప్రీతికర మైన కోడె ముక్కును చెల్లించి కెసిఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు ఉండాలని ఆ రాజరాజేశ్వర స్వామిని వేడుకున్నామని తెలిపారు.

గంభీరావుపేట మండల కేంద్రంలో కేసీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని రామాలయం గుడిలో ప్రత్యేక పూజలు, నిర్వహించారు. పిట్లం మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు మాజీ సిఎం కేసీఆర్ జన్మదిన వేడుకలు బీఆర్ఎస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు.కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ఎల్లమ్మ గుడి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి కొబ్బరికాయలు కొట్టారుగంభీరావుపేట మండలంతో పాటు వివిధ గ్రామాల్లో మాజీ ముఖ్యమంత్రి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. వీణవంక మండల కేంద్రంలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల అధ్వర్యంలో మండల కేంద్రంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడుకలను కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. యైటింక్లయిన్ కాలనీలో కాలని పట్టణ కమిటీ ఆధ్వర్యంలో కేసీఆర్ జన్మదిన వేడులను కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి మాట్లాడారు. గంగాధరలో గ్రీన్ ఇండియా చాలెంజ్ సృష్టికర్త మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ చేపట్టిన వృక్షార్చన కార్యక్రమంలో భాగంగా గంగాధర మధురానగర్ చౌరస్తాలో స్థానిక బిఆర్ఎస్ నాయకులతో కలసి మొక్కలు నాటి కేక్ కట్ చేసి కేసీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కేక్ కట్ చేసి. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు.కేసీఆర్ జన్మదిన వేడుకలు గోదావరిఖనిలోని తెలంగాణ బొగ్గుగని కేంద్ర కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీబీజీకేస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు రామ్మూర్తి, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నూనె కొమురయ్య హాజరై మాట్లాడారు

## గోదావరి నదిలోకి దూకి... మహిళా ఆత్మహత్యయత్నం



యైటింక్లయిన్ కాలనీ ఫిబ్రవరి 17 (జనంసాక్షి) : గోదావరి నదిలోకి దూకి మహిళా ఆత్మహత్యయత్నానికి పాల్పడింది. గోదావరిఖని టూటౌన్ పోలీసులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం రామగిరి మండల ముస్త్యాల గ్రామానికి చెందిన కన్నం లక్ష్మీ అనే మహిళ సోమవారం గోదావరి బ్రిడ్జిపై నుంచి నదిలో దూకి ఆత్మహత్యయత్నానకి పాల్పడగా గోదావరిలో నీరులేని ప్రదేశంలో పడటంతో ఆమెకు బలమైన గాయాలు అయ్యాయి. ఆమెను చికిత్స నిమిత్తం ఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ముస్త్యాల గ్రామానికి చెందిన వెంకటస్వామి భార్య గత కొన్నేండ్లుగా కడుపు నొప్పితో బాధప డుతుందని, తరుచుగా కడుపు నొప్పిని భరించలేక కుటుంబ సభ్యులతో తాను బ్రతకనని ఎక్కడైనా నదిలోకి ఆత్మహత్య చేసుకుంటానని చెబుతూ ఉండేదని తెలిపారు. ఈ క్రమంలోనే రెండు రోజుల క్రితం తీవ్రమైన కడుపు నొప్పి రావటంతో ఖని శివారులోని గోదావరినదిలో దూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు. ఈ ప్రమాందో ఆమె నడుముకు తీవ్ర గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. ఆమె భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## నవోదయ ను సందర్శించిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**నిజంసాగర్ ఫిబ్రవరి 17 (జనంసాక్షి)**

నిజంసాగర్ మండలంలోని జవహర్ నవోదయ పాఠశాలను సోమవారం నాడు అచ్చంపేట ఆదర్శ పాఠశాల విద్యార్థులు ట్వినింగ్ ప్రోగ్రాంలో భాగంగా సందర్శించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు నవోదయ పాఠశాలలో గల వివిధ విభాగాలను సందర్శించారు. సైన్స్ ప్రయోగశాల, లైబ్రరీ, ఆడిటోరియం, డైనింగ్ హాల్, ఆర్ట్ అండ్ క్రాఫ్ట్, ధర్మేటరీ, స్పోర్ట్స్, విభాగాలను సందర్శించి సందేహాలను నివృతి చేసుకున్నారు. వారు అనుసరిస్తున్న సైన్స్ అండ్ టెక్నాలజీ సాంకేతిక పరిజ్ఞానాన్ని గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్ కార్తీక సంధ్య, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.




# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీదే విజయం

### పట్టభద్రులంతా ఓటు హక్కును వినియోగించుకోవాలి: మంత్రి శ్రీధర్‌బాబు

### కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలి

**మంథని, (జనంసాక్షి) :**

కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి విజయం ఖాయామని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ధీమా వ్యక్తం చేశారు. మంథని నియోజకవర్గానికి సంబంధించిన పట్ట భద్రుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని సోమ వారం మంథనిలోని ఎస్ఎల్బి గార్డెన్ లో నిర్వహించారు. పట్టభద్రుల ఆత్మీయ సమ్మేళనంలో ముఖ్యఅతిథిగా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ఈ నేల 27న జరగనున్న కరీంనగర్ - మెదక్ - ఆదిలాబాద్ - నిజామాబాద్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అల్ఫోర్స్ విద్యాసంస్థల అదినేత వూట్కూరి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానికుడని అతనికి పట్టభద్రులంతా మద్దతు ఇచ్చి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలిపించాలని కోరారు. ఇతరులకు ఓటు వేసి తమ ఓటును వృధా చేసుకోవద్దని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నో గొప్ప సంక్షేమ పథకాలను అందజేసి రాష్ట్ర ప్రజలందరికీ



తోడుగా ఉంటుందని రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఐదు వందలకే గ్యాస్ సిలిండర్, రెండు వందల యూనిట్ల ఉచిత విద్యుత్ లాంటి పథకాలను అమలు పరుస్తూ పేదలకు మేలు చేకూరుస్తుందని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీరియల్ నంబర్ 2 లో గల అల్ఫోర్స్ వూట్కూరి నరేందర్ రెడ్డి గారికి పట్టభద్రులందరూ తమ మొదటి ప్రాధాన్యత ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని అలాగే నరేందర్ రెడ్డిని అధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.

## ఆపరేషన్ నిమిత్తమై సకాలంలో రక్తాన్ని అందజేసిన సాయి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రైవేటు వైద్యశాలలో ఆపరేషన్ నిమిత్తమై లక్ష్మికి బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో వారి కుటుంబ సభ్యులు ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు ను సంప్రదించడంతో నిజామాబాద్ రక్తదాతల సమూహ నిర్వాహకులు తెలంగాణ యూనివర్సిటీలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న సాయి వెంటనే స్పందించి బి పాజిటివ్ రక్తాన్ని సకాలంలో అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలో అత్యవసరంగా రక్తం అవసరమైనప్పుడు కావలసిన వారికి సకాలంలో రక్తాన్ని అందజేయడమే కాకుండా,తన వంతు బాధ్యతగా సంవత్సరానికి మూడుసార్లు రక్తదానం చేస్తున్న సాయి కి ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా తరపున అభినందనలు తెలియజేశారు.



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

### ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఫిబ్రవరి 17 (జనంసాక్షి):**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పని చేయాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.సోమవారం వేములవాడ పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో



అనుసరించాల్సిన వ్యూహాలపై ప్రభుత్వ విప్ చర్చించారు..కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,నాయకులు ప్రతి ఒక్కరూ గడపగడపకు వెళ్లి పట్టభద్రులను కలిసి మన ప్రభుత్వం చేపడుతున్నటువంటి అభివృద్ధి కార్యక్రమాలు వివరించి పట్టభద్రుల ఓట్లు అడగాలని సూచించారు.గత ఎన్నికల్లో ఎలా కష్టపడ్డారో అదే విధంగా ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కోసం మనందరం కష్టపడి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి,వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి బహుమతిగా ఇవ్వాలన్నారు.. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సమగ్ర కులగణన సర్వేలో మున్నూరు కాపులకు తీవ్ర నష్టం



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ కులగణన సర్వే సక్రమంగా జరుగలేదని సర్వే పూర్తిగా తప్పుల తడకగా ఉందని,మున్నూరు కాపులకు తీవ్ర అన్యాయం జరిగిందనీ సోమవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొండ దేవయ్య జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ సర్వేలో ఉన్న మున్నూరు కాపుల జనాభా ,ప్రస్తుత ప్రభుత్వం చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వేలో పెరగాల్సిందిపోగా తగ్గించి చూపడం చాలా అన్యాయమన్నారు. తగ్గించి చూపడం వలన మున్నూరు కాపులు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా,విద్య,ఉద్యోగ పరంగా చాలా నష్ట పోతామని కలెక్టర్‌కు ఇచ్చిన వినతి పత్రంలో తెలిపినట్లు అయన అన్నారు. ప్రభుత్వం కావాలనే మున్నూరు కాపులను ఉద్దేశ్యపూర్వకంగా తగ్గించారని,మున్నూరు కాపు జాతి ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని మళ్లీ పారదర్శకంగా రిసర్వే నిర్వహించాలాన్నారు. ఆధార్ కార్డును అనుసంధానం చేస్తూ రీసర్వే నిర్వహించాలన్నారు.మున్నూరు కాపుల సంఖ్యను సర్వేలో తగ్గించి చూపడం వలన మున్నూరు కాపులకు జరుగనున్న నష్టాన్ని వ్యతిరేకిస్తూ,మున్నూరు కాపులకు మద్దతుగా రాజన్న సిరిసిల్లా జిల్లా బీసీ సాధికారిత సంఘం సంపూర్ణ మద్దతు ప్రకటించారన్నారు.అయన వెంట బీసీ సాధికారిత సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు పొలాస నరేందర్.నాయకులు మారం కుమార్, గాజుల బాలయ్య,గుజ్జే తార, తీగల శేఖర్ గౌడ్, కొట్టే మహేష్ ఆకారపు మహేష్,నాగుజ్జీ శివరాంతో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలు

- దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు
- కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించిన మండల బిఆర్ఎస్ నాయకులు





**తంగళ్ళపల్లి ఫిబ్రవరి 17(జనంసాక్షి) :**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి మాజీ సీఎం కేసీఆర్ 71వ పుట్టినరోజు సందర్భంగా తంగళ్ళపల్లి మండల కేంద్రంలో స్వయంభు శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మండల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ప్రత్యేక పూజలు చేపట్టారు, హరితహారం నిర్వహించి మొక్కలు నాటారు.అనంతరం తాడూరు చౌరస్తా వద్ద కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు గజభీంకార్ రాజన్న మాట్లాడుతూ 60 ఏళ్ల స్వరాష్ట్ర స్వప్నాన్ని సహకారం చేసి, తొమ్మిదిన్నర ఏళ్ల పాలనలో తెలంగాణను దేశానికి ఆదర్శంగా నిలిపిన మహా నేత మాజీ సీఎం కేసీఆర్ అని అన్నారు. నీళ్లు,నిధులు, నియామకంలో జరుగుతున్న ఆంధ్ర పాలన దోపిడీని చూసి కేసీఆర్ ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాటం చేసిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. స్వరాష్ట్రం కోసం తన ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి స్వరాష్ట్రం సాధించి పెట్టిన మహనీయుడని వెల్లడించారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత తొమ్మిదిన్నర సంవత్సర కాలంలో రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన వ్యక్తి అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడిచిన ఇప్పటివరకు ఆరు గ్యారంటీలను అమలు పరచడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏడాది కాలంలోనే కాంగ్రెస్ అధికారంలో విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలలో విజయకేతనం ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. ఆ దేవుడు దయ కృపతో కేసీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు జీవిస్తూ మళ్ళీ రాష్ట్రానికి సీఎం కావాలని ఆ భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కోడి అంతయ్య, మాజీ ఎంపీపీ పడగల మానస రాజు, పూసవెల్లి సరస్వతి, ఫ్యాక్స్ చైర్మన్లు బండి దేవదాస్, కోడూరి భాస్కర్, వైస్ చైర్మన్ ఎగుమామిడి వెంకట రమణారెడ్డి,మాజీ సర్పంచులు మాట్ల మధు, వేణుగోపాలరావు, రమేష్, శివ జ్యోతి, రవి, అంజయ్య ,కుంటయ్య తదితరులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**ముస్తాబాద్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :**ముస్తాబాద్ మండల కేంద్రంలో పట్టణ అధ్యక్షులు ఏద్దండి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో, మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు, శివకేశవ ఆలయంలో ప్రత్యేక పూజలు తెలంగాణా తల్లి విగ్రహం దగ్గర కేక్ కట్ చేయడం జరిగింది, శ్రీ తిరుమల నర్సింగ్ హెూమ్ ముస్తాబాద్‌లో పండ్లు పంపిణి చేయడం జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూమాజీ ఎంపీపీ జనగామ శరత్ రావు, 60 సంవత్సరాల పోరాటంలో ఎవరితో సాధ్యం కానిది, తన ప్రాణాన్ని లెక్కచేయకుండా తెలంగాణను తీసుకొచ్చేంత వరకు పోరాటం చేసిన ఏకైక వ్యక్తి కెసిఆర్ తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి పేదవాడికి ఫలాలు అందే విధంగా కృషి చేసిన వ్యక్తి కేసీఆర్ అని అన్నారు, మాజీ సెస్ డైరెక్టర్ ఏనుగు విజయ రామారావు, మాజీ సెస్ డైరెక్టర్ కొమ్ము బాలయ్య, ఉమ్మడి జిల్లా మాజీ కో అప్షన్ మెంబర్ సర్వర్ పాషా, రచమడుగు సంతోష్ రావు, కొండ శ్రీనివాస్ గౌడ్,చెవులు మల్లేశం, యాది మల్లేశం, శీలం జనాభాయ్,మాజీ సర్పంచ్ నల్ల నర్సయ్య మాజీ ఎంపిటీసీ కంచం మంజుల,మహిళా నాయకురాళ్లు దబ్బేడా రేణుక ,స్వర్ణ లత, భాగ్యలక్ష్మి, కుర్ర సావిత్రి నవీన, ముస్తాబాద్ మండల యూత్ అధ్యక్షులు శీలం స్వామి, తాళ్ల రాజు, కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షులు మెంగాని మనోహర్, కొమ్మెట రాజమల్లు, సడిమేల ఎల్లం, తాడేపు ఏల్లం, ఆనంద్ రావు, గూడూరి భరత్, కంచం నర్సింలు, స్వామి, శ్రీనివాస్, ముక్క మల్లయ్య,శాడా శ్రీనివాస్, ఈడుగు రాళ్ల సంతోష్ గౌడ్ పరిధిపేట వెంకటేష్, బద్దిపడిగే నందు,మీడిదొడ్డి యాదగిరి ,రాజు, వెంకటేష్,మల్లేశం పుల్లూరు శ్రీనివాస్, స్వామి, రామచంద్రం, ఎండి నవాజ్, గుణశేఖర్, సుదర్శన్, కర్ణాకర్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదర్సాలో ఎస్సై కొండాకు ఘన సన్మానం



**బిచ్కుంద, ఫిబ్రవరి (జనంసాక్షి) :** కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గంలోని మద్నూర్ మండలంలో గల శేఖాపూర్ గ్రామంలో ఆదివారం రాత్రి దారుల్ ఉలుమ్ మదర్సాలో వార్షికోత్సవం నిర్వహించారు. మత పెద్దలు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తప్పకుండా భక్తి మార్గంలో నడవాలని అదేవిధంగా పవిత్రమైన రంజాన్ మాసంలో ఏవిధమైన ఆచారాలను పాటించాలో సుధీర్ఘంగా వివరించారు. ప్రతీ ఒక్కరూ శాంతియుతంగా అన్నదమ్ముల్లా కలిసి ఉండాలని పేర్కొన్నారు. చట్టాలనుగుణంగా నడవాలని సూచించారు. అనంతరం మద్నూర్ మండల ఎస్సై కొండా విజయ్‌ను శాలువలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రయిస్ ఖాన్, మోలానా షబ్బీర్, ఫఖ్రూ పటేల్, షేఖ్ అఫ్సర్, మొహమ్మద్ బషీర్, నసీర్ పటేల్ మరియు గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అగ్రహారం ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి,(జనంసాక్షి) :** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను సోమవారం వేములవాడ అర్బన్ మండలం బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజీ జెడ్పిటిసి మ్యాకల రవి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అగ్రహారంలోని జోడాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ఆవరణలో కేక్ కట్ చేసిన అనంతరం మ్యాకల రవి మాట్లాడుతూ 10 సంవత్సరాలు తెలంగాణను పాలించి దేశం మొత్తం తెలంగాణ వైపే చూసే విధంగా చేసిన ఘనత కేసిఆర్ దేనన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# టెన్త్ విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ




**పిట్లం,ఫిబ్రవరి17,(జనంసాక్షి) :** పదవ తరగతి విద్యార్థులకు సోమవారం మండల కేంద్రంలో గల బాలుర ఉన్నత పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ చేశారు.అనంతరం పరీక్షల రాసే విద్యార్థులకు సలహాలు, సూచనలు చేశారు.పరీక్ష రాసే సమయంలో ఆందోళనకు గురి కావద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి దేవిసింగ్,లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కాశీరెడ్డి, జోన్ చైర్మన్ కిషన్,కార్యదర్శి వేణు గోపాల్,కోశాధికారి బాలు,సభ్యులు రాజ్ కుమార్,చంద్రశేఖర్,ప్రమోద్,ఉపాధ్యాయులు సంతోష్ రెడ్డి,రూప్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# యూత్ నేత కన వేన సతీష్ ఆధ్వర్యంలో ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ స్వరాష్ట్ర యోధులు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని రెండవ వార్డులోసోమవారం యూత్ నేత కన వేన సతీష్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం మహిళలకు, ప్రజలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూత్ నేత కనవేన సతీష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రెండుసార్లు కెసిఆర్ రాష్ట్రాన్ని దేశంలోనే ఆదర్శ తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దారని కొనియాడారు. రాష్ట్రంలోని రైతులు, నిరుపేదలు, అట్టడుగు వర్గాల ప్రజలు సంతోషాలు వెలిబుచ్చారని స్పష్టం చేశారు. రైతులు వృద్ధులు వికలాంగులకు గౌడ్ పద్మశాలి ఎలాంటి ఇబ్బందులు లేకుండా పించన్లతో పాటు, రైతుబంధు, రైతు బీమా, ఎస్సీలకు దళిత బంధు, మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఆదర్శంగా నిలిచారని సతీష్ కొనియాడారు. కెసిఆర్ తిరిగి సీఎం అయితేనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని రానున్న రోజులలో తిరిగి సీఎంగా కేసీఆర్ ఎన్నిక అవుతారని కన వేన సతీష్ తన ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తోట వెంకటేష్, నిట్టూరిఓదెలు, గెల్లు రాకేష్, గోపు ఆగయ్య , పొన్నం శివ,తోపాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు

- చరిత్ర పుటల్లో నిలిచిపోయిన వ్యక్తి కేసీఆర్
- తిరిగి ముఖ్యమంత్రి కేసీఆరే
- జన్మదిన వేడుకల్లో మాజీ ఎంపీపీ బాలాజీ రావు

**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమంలో తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ చరిత్ర పుటల్లో నిలిచిపోయారని మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ రాష్ట్ర నేత తాళ్లపల్లి మనోజ్ గౌడ్, పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షులు పారుపల్లి గుణపతి, యూత్ నేతలు సూర్యశ్యామ్, పురం రమణ అన్నారు. సోమవారం తెలంగాణ తొలి ముఖ్యమంత్రి తెలంగాణ ఉద్యమ యోధుడు కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపుమేరకు స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద కేక్ కట్ చేసి కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ నాలుగున్నర కోట్ల ప్రజల మనో భావాల మేరకు కేసిఆర్ తెలంగాణ ఉద్యమాన్ని ఉధృతం చేసి, తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి తొలి ముఖ్యమంత్రిగా తెలంగాణ రాష్ట్రాన్ని రెండు పర్యాయాలు అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి చూపించిన గొప్ప నాయకుడు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని కొనియాడారు. కెసిఆర్ ముఖ్యమంత్రి హాయంలో అన్ని వర్గాలకు సంక్షేమ ఫలాలను అందజేసి చరిత్ర పుటల్లో నిలిచారని స్పష్టం చేశారు. రానున్న రోజులలో తిరిగి ముఖ్యమంత్రి కేసీఆరే అని పేర్కొన్నారు. అలాంటి గొప్ప నాయకుడి జన్మదినోత్సవాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందని రానున్న రోజులలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని, రాజకీయ రంగంలో మరిన్ని ఉన్నత పదవులను అధిరోహించాలని వారు కోరారు. తెలంగాణ ప్రజలు తిరిగి మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పొన్నమనేని బాలాజీ రావు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నేత బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు తాళ్లపల్లి మనోజ్ గౌడ్, సీనియర్ యూత్ నాయకులు సూరశ్యామ్, పురం రమణ,వహీద్, అనుమాల బాపూరావు, పట్టణ అధ్యక్షులు పారుపల్లి గుణపతి,గుర్రాల శ్రీనివాస్, శీలం శంకర్, తిప్పారపు దయాకర్ , బోయిని రాజ మల్లయ్య, గాజుల అరుణ్, సర్వర్, దీకొండ భూమేష్, యూత్ నేత కన సతీష్, మియాపురం శ్రీనివాస్, పసిడ్ల సంపత్, రేవల్లి తిరుపతి తోపాటు బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.






## కులగణన నమోదుకు ఈనెల 28 వరకు అవకాశం

- మున్సిపల్ కమీషనర్ మహమ్మద్ నియాజ్




**సుల్తానాబాద్,(జనంసాక్షి) :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కుల గణన నమోదుకు మరోసారి ఈ నెల 28 వరకు ప్రభుత్వం అవకాశం కల్పి0చిదని సుల్తా నా బాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ తెలిపారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన ప్రజా పాల న సేవా కేంద్రంలో దరఖాస్తు ఫారాలు అందజేయవచ్చునని గతంలో నమోదు చేసుకొని వారు వివిధ కారణాల చేత అందు బాటులో లేనివారు తిరిగి నమోదు చేసుకునేందుకు మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్‌ను ఏర్పాటు చేశామని మున్సిపల్ పరిధిలోని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దరఖాస్తు స్వీకరించేందుకు సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు.

## కెసిఆర్ జన్మదినం సందర్భంగా మొక్కలు నాటిన మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మి



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** తెలంగాణ ఉద్యమ నేత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపుమేరకు మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మి మల్లయ్య, యువ నేత గొట్టం మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వాసుపత్రిలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలే లక్ష్యంగా ముందుకు వెళ్లి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప యోధుడు మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు అని కొనియాడారు. అలాంటి గొప్ప నేత తిరిగి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అవుతారని వారు తమ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలోని అన్ని వర్గాలను కలుపుకొని పోయి సంక్షేమ ఫలాలను అందజేసి చరిత్ర రికార్డు సృష్టించారని, అలాంటి గొప్ప వ్యక్తి జన్మదినం సందర్భంగా మొక్కలు నాటడం గొప్ప వరంగా భావిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మి మల్లయ్య, కూకట్ల గోపి, యువనేత గొట్టం మహేష్, బి ఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ వహీద్, వైస్ ప్రెసిడెంట్ గాజుల అరుణ్, పెంట చరణ్, ప్రశాంత్, కిరణ్, మోయిజ్, షకీల్, శ్రీను, సల్మాన్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు నీళ్లు పట్టడం లేదు

- గ్రామానికి చెందిన రైతు



**సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) :** గత వారం రోజుల క్రితం నిర్మాణమైన రోడ్డుకు వాటర్ క్యూరింగ్ చేయడం లేదని గ్రామానికి చెందిన రైతు ఆరోపించారు. రైల్వే లైన్ పేరుతో కాంట్రాక్టర్ ఇష్టా రాజ్యంగా పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

### నర్సరీని సందర్శించిన కమిషనర్ మహమ్మద్ నియాజ్

సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) : మున్సిపల్ పరిధిలో పెరిగిద్ద దేవాలయం వద్ద గల నర్సరీని సోమవారం మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ పరిశీలించారు. ఈ సందర్భంగా సిబ్బందికి పలు సూచనలు చేశారు.



## రైల్వే కాంట్రాక్టర్ నిర్లక్ష్యం

- రోడ్డు నిర్మాణం చేశారు
- నీళ్లు పట్టడం మరిచారు
- అనతకాలంలోనే పగుళ్లు



సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) : మండలంలోని గొల్లపల్లి గ్రామ రైల్వే నిర్మాణం అవుతున్న పనులు పూర్తిగా నాసిరకంగా కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా పనిచేస్తున్నారని రోడ్డు వేసి వాటర్ క్యూరిన్ మాత్రం చేయడం లేదంటూ పలువురు గొల్లపల్లి గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే రైల్వే కాంట్రాక్టర్ నాసిరకం నిర్మాణాలు చేయడంతో అనతి కాలంలోనే పగుళ్లు ఏర్పడుతున్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రైల్వే రెండవ లైను నిర్మాణ పనుల్లో కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత అధికారులు పర్యవేక్షించి కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని గొల్లపల్లి గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు కోరుతున్నారు.

# ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

**చిగురుమామిడి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సాధకుడు,తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు 71వ పుట్టిన రోజు వేడుకలు బిఆర్ఎస్ పార్టీ చిగురుమామిడి మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మరియు మాజీ ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి హాజరై కేకు కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. అలాగే ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణి చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కొత్త శ్రీనివాస్ రెడ్డి, మండల అధ్యక్షులు మామిడి అంజయ్య మాట్లాడుతూ స్వరాష్ట్ర సాధకుడు, కారణజన్ముడు తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి వర్యులు కేసీఆర్ శత వసంతాలు ఆయురారోగ్యాలతో ఉండాలని, తెలంగాణలో కేసీఆర్ ఒక తిరుగులేని నాయకుడు, అలుపెరుగని యోధుడు అని కొనియాడారు. చంద్రబాబు, వైఎస్సార్‌ల నియంతృత్వ, అప్రజాస్వామిక విధానాలను తట్టుకుని పడుతూ లేస్తూ నిలబడుతూ, కొట్లాడుతూ చివరికి తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు వరకు తన ప్రస్థానం కొనసాగించిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డి, మండల మాజీ రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పెనుకుల తిరుపతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముక్కెర సదానందం, మైనారిటీ సెల్ అధ్యక్షులు సర్వర్ పాషా, సోషల్ మీడియా ఇంచార్జి బొట్ల రవీందర్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రామోజు కృష్ణమాచారి, మండల నాయకులు లక్ష్మినారాయణ, గ్రామశాఖ అధ్యక్షులు ఎస్కె సిరాజ్, బుర్ర తిరుపతి, మాజీ సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, నాయకులు నాగేల్లి రాజిరెడ్డి, శరబందరెడ్డి,మక్బుల్ పాషా, కిష్టారెడ్డి,బొట్ల సురేష్,బొల్లి రవి, పిల్లి శ్రీకాంత్, తిరుపతి మరియు పార్టీ అభిమానులు పాల్గొన్నారు.




## కెసిఆర్ జన్మదిన సందర్భంగా రక్తదానం చేసిన యూత్ నేత గొట్టం మహేష్



సుల్తానాబాద్,ఫిబ్రవరి 17(జనంసాక్షి) : తెలంగాణ ఉద్యమ నేత తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని బి ఆర్ఎస్ యువనేత గొట్టం మహేష్ రక్తదానం చేశారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పిలుపుమేరకు రక్తదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో అలుపెరుగని పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించిన కెసిఆర్ జన్మదినం రోజున రక్త దానం చేయడం చాలా సంతోషంగా ఉందని గొట్టం మహేష్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి తో పాటు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మార్పు కోసం వస్తున్న ఆశీర్వదించండి పట్టభద్రు ల్లారా

- విద్యను వ్యాపారం చేయలేదు సేవ చేస్తున్న
- కార్యకర్తలు కాదని కార్పొరేట్ వ్యక్తులకు పార్టీల టికెట్
- పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు




**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** విద్యను వ్యాపారం చేయలేదని, సర్వీస్ చేస్తున్నానని, మార్పు కోసం వస్తున్న ఆశీర్వది ంచండని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు అన్నారు. సోమవారం వాల్మీకి స్కూల్లో జరిగిన విలేఖల సమావేశంలో ఆయన మాట్లాడారు. బిజినెస్ చేసేవారు తన లాభం కోసం చూస్తారు గాని నిస్వార్థంగా సేవ చేయలేరన్నారు. పార్టీ కోసం కష్టపడే కార్యక ర్తలను కాదని వేల కోట్ల సంపాదించిన కార్పొరేట్ వ్యక్తులకు పార్టీ టికెట్లు ఇచ్చి, పార్టీలు కార్యకర్తలను మోసం చేస్తున్నాయని ఆరోపించా రు. నేడు 40 మంది ఉన్న శాసనమండలిలో ఎలాంటి చర్చ జరుగుత లేదన్నారు. తనను గెలిపిస్తే ఆరు సంవత్సరాల లో ప్రతి నెల జీతం ఒక్కొక్క మండలానికి ఇచ్చి కోచింగ్ సెంటర్లు, రీసెర్చ్ సెంటర్ ను ఏర్పాటు చేస్తానని మాట ఇచ్చారు. ఈరోజు ఎమ్మెల్సీ అభ్యర్థులు వేలకోట్ల రూపాయలతో ఎన్నికలకు వస్తున్నారనీ పట్టభద్రులు ఆలోచిం చాలన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి రియంబర్స్మెంట్ తీసుకొచ్చి ఎం తోమంది విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు మాటలు వేశారని, ఇప్పు డు రియంబర్స్మెంట్ రాక చాలామంది విద్యార్థులు చదువును కొనసాగి ంచలేకపోతున్నారన్నారు. ఉమ్మడి నాలుగు జిల్లాల్లో ఉన్న పట్టభద్రుల ను ట్రస్మ వారి తరుపున ప్రతి ఒక్క పాఠశాల 500 ఓటర్లను బాధ్య తగా తీసుకొని డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసి తన గెలుపు కోసం ప్రణాళిక రచించామన్నారు. జర్నలిస్టులకు ఇండస్థలాలు, ఉపాధ్యాయు లకు, డాక్టర్లకు, న్యాయవాదులకు సంభందించిన సమస్యలను, శాసన మండలిలో వినిపిస్తానని నాకు ఓటు వేసి మొదటి స్థానంలో గెలిపిం చాలని పట్టభద్రుల స్వతంత్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా యాదగిరి శేఖర్ రావు తెలిపారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి సిఐటియూ డిమాండ్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** ఈ నేల ఫిబ్రవరి 14.15 తేదీలలో కరీంనగర్ జిల్లాలో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ సమావేశంలో మున్సి పల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనిస వేతనం 26 వేల రూపా యలు ఇవ్వాలని, మార్చిలో జరిగే బడ్జెట్ సమావేశంలో మున్సిపల్ కార్మికులకు బడ్జెట్ కేటాయించాలని, మున్సిపల్ కార్మికులకు ప్రతినెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని, పెండింగ్లో ఉన్న ఈపీఎఫ్. ఈ ఎస్ ఐ 5 నెలల డబ్బులు కట్టాలని 60 సంవత్సరాలు నిండిన కార్మికుల కుటుంబంలో ఒక్కరికి చదువు రీత్యా ప్రమోషన్ కల్పించి ఉద్యోగం కల్పించాలని, లేనిపక్షంలో ఆ కుటుంబానికి 10 లక్షల రూపాయలు రిటర్మెంట్ బెనిఫిట్ ఇవ్వాలని, సీఎం రేవంత్ రెడ్డి పెంచిన వేయి రూపాయలు ఇవ్వాలని, వాటర్ వర్క్స్ విభాగంలో కేటగిరి వారిగా జీవో నెంబర్ 60 ప్రకారం జీతాలు పెంచి స్కిల్ వేతనం అమలు చేయాలని, ఆరోగ్య రీత్యా మున్సిపల్ కార్మికులకు డ్యూటీ కి రానీయడల బదిలీ పెట్టుకునే అవకాశాన్ని కల్పించాలని, కామారెడ్డి మున్సిపల్ లో పాత పద్ధతినని రెండు హాజరు పాయింట్లు పెట్టాలని మున్సిపల్ కార్మికు లకు రెండు జతల బట్టలు సబ్బులు నూనెలు నాణ్యమైన చీపుర్లు పని ముట్లు ట్రెజరీ ద్వారా కాకుండా మున్సిపల్ నేరుగా జీతాలు ఇవ్వాలని, రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా స్థానిక సమస్యల పైన ఈనెల 19న ధర్నా ఉంటుందని మున్సిపల్ కమిషనర్ కు ముందుగా సోమవారం వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యూని యన్ జిల్లా అధ్యక్షుడు కే రాజనర్సు. జిల్లా కార్యదర్శి ఎండి మహబూబ్ అలీ, జిల్లా. ఉపాధ్యక్షులు కాత్రియాల ప్రభు. పాల్గొన్నారు.

# మరోసారి కుల గణన సర్వే చేపట్టడం హర్షనీయం

- బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ



**ఆర్మూర్, (జనంసాక్షి) :** కులగణనలో పాల్గొనని కుటుంబాల కోసం మరో సారి సర్వే చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం పట్ల బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు థోండి రమణ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. ఈ నెల 16 నుండి 28 వరకు కుల గణనకు 12 రోజులు అవకాశం కల్పిస్తామని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిం చడం అభినందనీయమ న్నారు. స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేందుకు మార్చి నెల మొదటివారంలో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి ఆమోదిం చడంతో పాటు కేంద్ర ప్రభుత్వానికి పంపాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించడం రిజర్వేషన్ల సాధనలో గణనీయమైన ముందడుగు అని పేర్కొన్నారు. బిసి కులగణన అనంతరం బిసి డెడికేషన్ కమిషన్ సిఫార్సుల ఆధారంగా 42 శాతానికి రిజర్వేషన్లను పెంచడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను స్వాగతిస్తున్నా మన్నారు. ఇప్పటివరకు కుల గణన సర్వేలో పాల్గొనని వారంతా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బిసి సంఘాలు, కాంగ్రెస్ కార్యకర్తలు సర్వే సిబ్బందితో కలిసి ఇంటింటికి వెళ్లి కుటుంబాల వివరాలు నమోదు చేయించాలనీ, ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి తో పాటు బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు దొండి రమణ విజ్ఞప్తి చేశారు.

# జిపి నిర్వాహకులకు నిధులు విడుదల చేయాలని ఎంపీడీవోకు వినతి అందజేత



**నాగిరెడ్డిపేట్, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** మండలంలోని జిపి నిర్వాహకులకు నిధులు విడుదల చేయాలని కోరుతూ మండలంలోని ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఎంపీడీవో ప్రభాకర్ చారికి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ లలో గత సంవత్సరం ఫిబ్రవరిలో పాలకవ ర్గం కాలపరిమితి ముగిసింది. నాటి నుండి జిపిలలో రోజువారి నిర్వహణ అయిన పారి శుద్ధం నిర్వాహనకు కావలసిన ట్రాక్టర్ డీజిల్ మరియు మరమ్మత్తులు బ్లీచింగ్ బయోటిక్ ఫాగింగ్ దోమల మందు మరియు ఇతర పారిశుద్ధ సామాగ్రిని అలాగే వీధి దీపాల నిర్వహణ తాగునీటి నిర్వాణ కొరకు ఫార్మాల ద్వారా షాపుల నుండి మరియు వెల్డర్ల నుండి బాధ్యతగా క్రెడిట్ తీసుకొచ్చి గ్రామపంచా యతీలకు నిర్వహించడం జరిగిందని దీనిలో భాగంగా నిధులు అందుబాటులో గల గ్రామ పంచాయతీలలో వాటికి సంబంధించిన బిల్లు లను చెక్కుల రూపంలో చెల్లించడం జరిగిం దని అయితే అట్టి చెక్కులు ఐఎఫ్ఎంఎస్ నందు ఆగస్టు నుండి పేమెంట్ కాకుండా పెండింగ్లో ఉన్నాయని, అలాగే అందుబాటులో లేని గ్రామపంచాయతీలో ఖర్చు చేసిన డబ్బు లు చెల్లించలేని పరిస్థితి నెలకొందని వాటిని వెంటనే విడుదల చేయాలని కోరుతూ పం చాయతీ కార్యదర్శులు స్థానిక ఎంపిటిఓ ప్ర భాకర్ చారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు సంతోష్ కు మార్, తిరుపతి, సరేందర్, నరేష్, కార్తీక్, రమే ష్, అశోక్, సంతోష్ కుమార్, పవిత్ర, రజిత తదితరులు పాల్గొన్నారు.

# మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్ బ్యూరో, ఫిబ్రవరి 17 (జనంసాక్షి) :** తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం సందర్భంగా కరీంనగర్ లోని తెలంగాణ చౌక్లో నగర బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు చల్ల హరి శంకర్ ఆధ్వర్యంలో 71వ జ న్మదినం ను పురస్కరించుకొని 71 కేజీల భారీ కేక్ కట్ చేసి మిఠాయిలు, పూల, పండ్ల మొక్క ల పంపిణీ చేసిన శాసనసభ్యులు గంగుల కమలాకర్, కరీంనగర్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు జివి. రామకృష్ణ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు లు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపెల్లి మాజీ మున్సి పల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డివేణి మధు, కొత్తపెల్లి మండలం మాజీ ఎంపీపీ పిల్లి మహేష్ , కొత్తపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాసారం శ్రీని వాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, మైనార్టీ అధ్యక్షులు సౌకత్, యూత్ అధ్యక్షులు దీకొండ కుల్దీప్, నియోజకవర్గ యూత్ ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, నగర యూత్ ప్రధాన కార్యదర్శి సాయి కృష్ణ, మాజీ కార్పొరేటర్లు, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, డివిజన్ ఇంచార్జీలు, డివిజన్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు పంపిణి

- సుందరం పౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా లోని కమాన్ పూర్ మండల కేంద్రంలో గల కేశవ గార్డెన్ లో బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పుట్టినరోజు ఫిబ్రవరి 17 ను పురష్కరించుకుని సుందరం పౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బోనాల వెంకట స్వామి ఆధ్వర్యంలో మండలం లోని 9 గ్రామ పంచాయతీల పరిధిలోని 17 మంది నిరుపేద మహిళలకు 25 కేజీ ల బియ్యం బస్తాతో పాటు 17 రకాల నిత్యావసర వస్తువులను పంపిణీ చేశారు. కేసీఆర్ పుట్టిన రోజు సందర్బంగా పేద కుటుంబాలకు రూ. 48,450 ల విలువ గల సరుకులు పంపిణి చేసినట్లు బోనాల వెంకట స్వామి వెల్లడించారు. ఇక పై కూడ ప్రతి సంవత్సరం కేసీఆర్ పుట్టినరోజున ఒక కొత్త కార్యక్రమంతో సుందరం పౌండేషన్ ఆధ్వర్యంలో పేద ప్రజలకు ఉప యోగ పడే విధంగా కార్యక్రమాలు చేపడుతామని వెల్లడించారు. అంతకు ముందు నిరుపేద మహిళలు, సుందరం పౌండేషన్ సభ్యుల సమక్షంలో కేసీఆర్ పుట్టినరోజు సందర్బంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమానికి వచ్చిన వారందరికీ స్వీట్లు పంపిణి చేశారు. ఈ కార్యక్ర మంలో సుందరం పౌండేషన్ సభ్యులు కన్నూరి నగేష్, చిప్పకుర్తి అరవింద్, దండే తిరుపతి, గుంజపడుగు నవీన్, కుక్క వర ప్రసాద్, చెన్నోజు చంద్రశేఖర్, దేవునూరి చంద్రమౌళి, కామ సంతోష్, కురుమిళ్ల ప్రశాంత్, జంగపల్లి లక్ష్మణ్ లతో పాటు నిరుపేద మహిళలు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం



**మంథని, (జనంసాక్షి) :** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీ కాలనీ, రేకుర్తి కంటి హాస్పిటల్ కరీంనగర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కల్వచర్ల గ్రామంలో మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణారెడ్డి, క్లబ్ డైరెక్టర్ డాక్టర్ శరణ్య మారుతి యాదవ్ సహకారంతో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో 150 మంది పాల్గొన గా టెక్నీషియన్ ప్రభాకర్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 65 మందిని ఆపరేషన్ కోసం ఎంపిక చేయగా వారిని ఉచిత బస్ సౌకర్యం కల్పించి కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుప త్రికి పంపడం జరిగింది. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని , భవిష్యత్తులో మరిన్ని కంటి వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఇట్టి కార్యక్రమానికి సహకరించిన రేకుర్తి కంటి హాస్పిటల్ చైర్మన్ కొండ వేణుమూర్తి, సురేష్ కు ప్రత్యేక కృతజ్ఞతలు క్లబ్ అధ్యక్షులు మొలుమూరు శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి అబ్బు కేశవరెడ్డి, ఉపాధ్యక్షులు కళాధర్ రెడ్డి, క్లబ్ సభ్యులు మేకల మారుతి యాదవ్, పరంకుశం శ్రీనివాస చారి, నూక రమేష్, కలవచర్ల మాజీ సర్పంచ్ బొల్లవరం భాస్కర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిని గెలిపించండి



**నాగిరెడ్డిపేట, (జనంసాక్షి) :** కాం గ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా బరిలో నిలబడుతున్న టువంటి నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నాగిరె డ్డిపేట మండల కాంగ్రెస్ నాయ కులు మండల కేంద్రంలో ఇంటి ంటికి తిరుగుతూ పట్టభద్రులను, ఉపాధ్యాయులను ఓటు వెయ్యాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాకూర్, మండల మైనార్టీ అధ్యక్షులు హిమాం, మండల యూత్ అధ్యక్షులు శ్రీరామ్ గౌడ్, సీనియర్ నాయకులు క్రిస్టఫర్, సుధాకర్, ఫారూఖ్, వెంకట్ రాజు, ఏఎంసీ డైరెక్టర్ నాగే శ్వర్, తదితరులు పాల్గొన్నారు.